“మీలో ఎవరు కూడా మూత్రవిసర్జన చేయునపుడు పురుషాంగాన్ని కుడి చేతితో పట్టుకోకండి, మలవిసర్జన తరువాత శుభ్ర పరుచుకోవడానికి కుడి చేతిని ఉపయోగించకండి, అలాగే (ఆహారపు లేదా నీటి) పాత్ర లోనికి ఊదకండి.”

అబూ ఖతాదహ్ అల్ అన్సారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు
అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీలో ఎవరు కూడా మూత్రవిసర్జన చేయునపుడు పురుషాంగాన్ని కుడి చేతితో పట్టుకోకండి, మలవిసర్జన తరువాత శుభ్ర పరుచుకోవడానికి
కుడి చేతిని ఉపయోగించకండి, అలాగే (ఆహారపు లేదా నీటి) పాత్ర లోనికి ఊదకండి.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని తీరుతెన్నులను, విధివిధానాలను వివరిస్తున్నారు. మూత్రవిసర్జన చేయునపుడు పురుషాంగాన్ని కుడిచేతితో పట్టుకొనరాదు అని నిషేధించినారు, కాలకృత్యములు తీర్చుకున్న తరువాత యోనిని గానీ లేక గుదమును గానీ కుడి చేతితో శుభ్రపరుచు కొనరాదు అని నిషేధించినారు; ఎందుకంటే కుడి చేయి మంచి పనులు చేయుట కొరకు తయారు చేయబడినది. అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఏ వ్యక్తి అయినా తాను ఏ పాత్ర నుంచి అయితే నీళ్ళు త్రాగుచున్నాడో, ఆ పాత్రలోనికి నోటితో ఉదరాదు అని నిషేధించినారు.

https://sunnah.global/hadeeth/te/show/3079